విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 09, జూన్ - 2024 8 పేజీలు

జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన అలీ అహ్మద్

విశాలాంధ్ర-రాయచోటి: ఈనెల జూన్ 13.14 తేదీలలో జమ్మూలో జరిగే జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణానికి చెందిన షేక్ షబ్బీర్ కుమారుడు ప్రముఖ యువ క్రీడాకారుడు షేక్ అలీ అహ్మద్ తను ఎంపికైనట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం అలీ అహ్మద్ విలేకరులతో మాట్లాడుతూ యూత్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కోచర్ నంద వెంకటేశ్వర గౌడ్ ఆధ్వర్యంలో పాల్గొంటున్నానని చెప్పారు. జాతీయస్థాయి లో జరిగేఈ కబడ్డీ పోటీలలో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి అనేక జట్లు పాల్గొంటున్నాయని ఈ యువ క్రీడాకారుడు తెలిపారు. ఈ కబడ్డీ పోటీలలో విజయం సాధించి అన్నమయ్య జిల్లా రాయచోటి పేరు నిలబెడతామన్నాడు.

కడప జిల్లా ఎన్జీవో కో-ఆపరేటివ్ గృహ నిర్మాణ సంస్థలో 100 కోట్ల అవినీతి.?

కడప జిల్లా ఎన్జీవో కో-ఆపరేటివ్ గృహ నిర్మాణ సంస్థలో జరిగిన 100 కోట్ల మేర అవినీతి అక్రమాలలో అధ్యక్షులు ఎల్. కొండా రెడ్డి, వైయస్సార్ ప్రభుత్వ సలహాదారుడు చంద్రశేఖర్ రెడ్డి, ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు కే.వీ. శివారెడ్డి పై విచారణ జరిపి క్రిమినల్ చర్యలు చేపట్టడం గురించి... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కడప జిల్లా అధ్యక్షులు ఎం.రమేష్ కుమార్, జిల్లా సెక్రటరీ జె.సుదర్శన్ రెడ్డి, స్టేట్ సెక్రటరీ వి.రఘురామ నాయుడు డిమాండ్ చేస్తున్నారు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

విశాలాంధ్ర -కడప : కడప జిల్లా ఎన్జీవో కో-ఆపరేటివ్ గృహ నిర్మాణ సంస్థలో కొండారెడ్డి కాలంలో ఎన్నో అవినీతి, అక్రమ కార్యక్రమాలు చేసి ఉన్నారు. ఇందుకు సంబంధించి కొందరు సభ్యులు డైరెక్టర్లు, కొన్ని సంఘాల ప్రతినిధులు ఉన్నతా ధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగు చర్యలు తీసుకోవలసినదిగా విన్నవించు కున్నారు. దీనికి స్పందించిన ఉన్నతాధి కారులు 20.01. 2023న డివిజనల్ కో-ఆపరేటివ్ ఆఫీసర్ హిందూపూర్ వారిని విచారణ అధికారిగా నియమించి రిపోర్టు సమర్పించ వలసినదిగా ఆదేశించారు. విచారణ అధికారి వారు అర్జీలను పరిశీలించి అవినీతి అక్రమాలు జరిగాయని ఎంక్వయిరీ రిపోర్టును రాష్ట్ర కమిషనర్ వారికి సమర్పించారు. ఎంక్వయిరీ రిపోర్టును పరిశీలించిన రాష్ట్ర

2

అచ్చం నాయుడును కలసిన లక్ష్మీరెడ్డి కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో దేశంలో ఏ పార్టీకి రానంత మెజారిటీ తెలుగుదేశం పార్టీకి వచ్చిందని భవిష్యత్తులో మీ పరిపాలన మరింత విస్తరించాలని తెలుగుదేశం పార్టీ కడప సీనియర్ నాయకులు కుటుంబ సభ్యులు శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు అచ్చం నాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలు ఓటు ద్వారా తిప్పి కొట్టారని అన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కూడా లెక్కచేయకుండా వారిని ఏదో విధంగా వైసీపీ ప్రభుత్వం అరెస్టులతో భయపడి ఇచ్చినప్పటికీ లెక్కచేయకుండా వైసీపీకి ఎదురుగా పోరాడి నాయకులుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కలయికలో నాయకులు మన్మోహన్ రెడ్డి జయరాం రెడ్డి లు పాల్గొన్నారు.

టీడీపీకి జై కొట్టిన గాలివీడు ప్రజానీకం

గతంలో వైసీపీకి వచ్చిన ఆధిక్యం 5800 మెజార్టీ సమం
126 ఓట్ల స్వల్ప ఆధిక్యతతో సరిపెట్టుకున్న వైసీపీ

విశాలాంధ్ర-గాలివీడు: అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి కంచుకోటగా ఉన్న గాలివీడు మండల ప్రజలు ఈసారి తెలుగుదేశం పార్టీకి బ్రహ్మరథం పట్టారు. నియోజకవర్గంలో అతిపెద్ద మండలం కావడంతో పాటు రాయచోటి తరువాత దాదాపు అత్యధికంగా 40 వేల పైచిలుకు ఓటర్లు ఉన్న మండలం కూడా గాలివీడు కావడం విశేషం. దీంతో అసెంబ్లీ అభ్యర్థి విజయంలో ప్రతీ సారీ నిర్ణయాత్మక పాత్ర పోషిస్తుండటం గమనార్హం. అప్పటి అధికార పార్టీ వైసీపీకి 2014 ఎన్నికల్లో 5103 ఓట్లు ఆధిక్యం రాగా,2019 ఎన్నికల్లో 5856 ఓట్ల మెజారిటీతో వైసీపీకి కంచుకోటగా మారింది. దీంతో 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూడా గత మెజారిటీకి ఏమాత్రం తగ్గదని భావించిన వైసీపీకి కేవలం 126 ఓట్ల స్వల్ప ఆధిక్యతతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.గాలివీడు మండలంలో 40,229 మంది ఓటర్లకు గాను 32,809 మంది ఓటు హక్కు వినియోగించుకోగా వైసీపీ అభ్యర్థి శ్రీకాంత్ రెడ్డికి 15,722 ఓట్లు రాగా,టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి 15,596 ఓట్లు వచ్చాయి. అదేవిధంగా కాంగ్రెస్ అభ్యర్థి అల్లబకాష్ కు 243 ఓట్లు వచ్చాయి.గోరాన్ చెరువు, గాలివీడు,తూముకుంట,గుండ్లచెరువు గ్రామాల్లో టీడీపీకి స్పష్టమైన ఆధిక్యతను కొనసాగించగా మిగిలిన గ్రామాల్లో ఇరుపార్టీల మధ్య గట్టి పోటీ కనబరిచారు.అరవీడు గ్రామంలో మాత్రం ఇరుపార్టీలకు సమానంగా ఓట్లు వచ్చాయి. మండలంలోని గ్రామాల వారిగా వైసీపీ,టీడీపీ అభ్యర్థులకు వచ్చిన ఓట్లను గమనిస్తే..
అరవీడు: వైసీపీ 1635,టీడీపీ 1635, గాలివీడు:

2

నారా లోకేష్ బాబును కలిసిన రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి

మండిపల్లిని శభాష్ అంటూ అక్కున చేర్చుకున్న నారా లోకేష్ బాబు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:రాయచోటి అభివృద్ధికి సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలి అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబును రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కోరారు. మంగళగిరి నుంచి అత్యధిక మెజారిటీతో గెలుపొందిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి శాసనసభ సభ్యులు నారా లోకేష్ బాబును శుక్రవారం మంగళగిరిలోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలను రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలియజేశారు. అనంతరం రాయచోటిలో శాసనసభ సభ్యులుగా మొదటిసారి ఎన్నికైన రాంప్రసాద్ రెడ్డికి కూడా శభాష్ 20 సంవత్సరాల కంచుకోటన బద్దలు కొట్టావు అని సంతోషిస్తూ భుజంతట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండిపల్లి మాట్లాడుతూ రాయచోటి అన్ని విధాల అభివృద్ధి చెందడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, లోకేష్ బాబు సహాయ సహకారాలు అందించాలని,అలాగే భూ ఆక్రమణలు చేసి పేదల నుంచి లాక్కున్న భూములపై విచారణ జరిపించి తిరిగి ఆ భూములను పేదలకు చెందేలాగా చూడాలని, అంతేకాకుండా గతంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,నాయకులపై బనాయించిన అక్రమ కేసులను కూడా తొలగించాలని కోరారు. దీనికి లోకేష్ బాబు బదులిస్తూ రాయచోటి అన్ని విధాల ఆదుకోవడమే కాకుండా ఏ సహాయ సహకారాలు కావాలన్నా వెంటనే అందించడానికి మేము సిద్ధంగా ఉన్నామని రాబోయే కాలంలో మునుపెన్నడు లేనివిధంగా రాయచోటి అభివృద్ధి చేసి చూపిస్తామని భూములు విషయంలో కార్యకర్తల విషయంలో కూడా న్యాయం జరిగేలా చేస్తామని హామీ ఇచ్చారు.

ప్రభుత్వ దేవాదాయ ఇనాము భూములను కాపాడాలి

విఆర్ఓ జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయాలి

ప్రభుత్వ బోర్డులుతొలగించిన భూ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు

బద్వేలు సిపిఐ నేతలు పెద్దుల్లపల్లి బాబు, వెంకటరమణల డిమాండ్

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని గత పది సంవత్సరాలుగా వివిధ సర్వే నెంబర్లలో ప్రభుత్వ భూములు దేవాదాయ భూములు మాదిగ మాల సాకలి మంగలి కులాలకు సంబంధించినఇనాము భూములు కబ్జాకు గురయ్యాయని వాటిని ప్రభుత్వాధికారులు కాపాడాలని ఈరోజు స్థానిక సిపిఐ కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బద్వేల్ సిపిఐ పట్టణ కార్యదర్శి పెద్దుల్లపల్లి బాలు జిల్లా సమితి సభ్యులు పడిగా వెంకటరమణలు మాట్లాడుతూ బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని కబ్జాకు గురైన ప్రభుత్వ భూములు కాపాడాలని దేవాదాయ ఐనాము భూములు సైతం మోరీలు కల్వర్టు చెరువులు ప్రభుత్వ భూములు సైతం మాయమవుతున్నాయని ప్రధానంగా సి కొత్తపల్లి పొలంలో ఒకటో సర్వే నెంబర్ నుండి 89వ సర్వే నెంబరు వరకు ఉన్న వందలాది ఎకరాల భూములు కబ్జాకు గురి అయ్యాయని దీనికి ప్రధానంగా సి కొత్తపల్లి గ్రామ రెవెన్యూ అధికారి జగదీశ్వర్ రెడ్డి తన చేతివాటాన్ని ప్రదర్శిస్తూ ఎక్కడైతే ప్రభుత్వ భూములు ఉన్నాయో వాటిని గుర్తించి కబ్జాధారుల నుండి లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకొని పై అధికారులను లోబర్చుకొని కబ్జాదారులకు అంటగట్టడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాడని దానికి బద్వేలు ఎమ్మార్వో సహకరిస్తున్నాడని ఆయన అన్నారు. నామకేవాస్తుగా ప్రభుత్వ బోర్డులు

2

గృహ నిర్మాణ సంస్థలో 100 కోట్ల అవినీతి.?

(మొదటి పేజీ తరువాయి)

కమిషనర్ 24-01-2023న అండర్ సెక్షన్ 51/ఏపి సీఎస్ యాక్ట్ 1964 ప్రకారము విచారణ జరిపి డీటెల్డ్ ఎంక్వయిరీని ఆదేశించారు. ఈ ఎంక్వయిరీని ప్రభుత్వ సలహాదారు చంద్రశేఖర్ రెడ్డి సహకార శాఖ మినిస్టర్‌చే "స్టే" ఇప్పించారు.యల్.కొండారెడ్డి తమ కాల పరిధిలో సుమారు 400 ఇళ్ల స్థలాలను అర్హులైన సభ్యులకు కాకుండా తమకు నచ్చిన వారికి కేటాయింపులు చేశారు. అలాగే కడప నగరంలో విలువైన పబ్లిక్ యుటిలిటీ కోసం 1978 నుండి ఉంచిన 41,000 చ.గజాల స్థలంలో అపార్ట్మెంట్ నిర్మించారు.ఈ అపార్ట్మెంట్ నందు చాలా అవకతవకలు జరిగాయి. అపార్ట్మెంట్ కేటాయింపుల్లో తమకు నచ్చిన వారికి కట్టబెట్టడం జరిగింది. ఎన్జీవో సొసైటీ స్థలంలో రోడ్లు వేసే విషయంలో టెండర్ ప్రక్రియ కాకుండా కొండారెడ్డి పనులు చేయించి అవినీతికి పాల్పడడం జరిగింది. ఇళ్ల స్థలాలు కేటాయింపు అపార్ట్మెంట్ నిర్మించడం, రోడ్లు వేయడం దరిదాపుగా 100 కోట్ల మేర అవినీతి జరిగింది. పూర్తి విచారణ జరిగితే వీటితోపాటు చాలా విషయాలు వెలుగు చూస్తాయి. ఈ వ్యవహారంలో అధ్యక్షులు ఎల్ కొండారెడ్డి వైఎస్ఆర్ ప్రభుత్వ సలహాదారుడు చంద్రశేఖర్ రెడ్డి, ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు కేవీ శివారెడ్డి, కడప జిల్లా డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ ఆఫీసర్ సుభాషిని వారి సహకారంతో పైన తెలిపిన వారు అవినీతికి పాల్పడినారు. కావున ప్రభుత్వం దీనిలో దృష్టి ఉంచి ఎల్. కొండారెడ్డి అధ్యక్షులుగా ఉన్న కాలంలోని రికార్డులు స్వాధీనపరచుకొని రాష్ట్ర కమిషనర్ వారు 24-01-2023న ఆదేశించిన అండర్ సెక్షన్ 51/ఏపీ సీఎస్ యాక్ట్1964 ప్రకారము విచారణ జరిపి క్రిమినల్ చర్యలు చేపట్టవలిసినదిగా కోరుతున్నాము.మరియు ఇప్పటికి ప్రభుత్వ సర్వీసులో కొనసాగుతున్న డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ ఆఫీసర్ సుభాషిణి ,సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు కేవీ. శివారెడ్డిపై శాఖాపరమైన చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కడప జిల్లా అధ్యక్షులు ఎం.రమేష్ కుమార్, జిల్లా సెక్రటరీ జె.సుదర్శన్ రెడ్డి, స్టేట్ సెక్రటరీ వి.రఘురామ నాయుడు డిమాండ్ చేస్తున్నారు.

టీడీపీకి జై కొట్టిన గాలివీడు ప్రజానీకం

(మొదటి పేజీ తరువాయి)

వైసీపీ 2820,టీడీపీ 3692 గోరాన్ చెరువు:వైసీపీ 1316,టీడీపీ 1402 పందికుంట: వైసీపీ 1218,టీడీపీ 1139 ఎగువగొట్టివీడు:వైసీపీ 682, టీడీపీ 658 వెలిగళ్ళు:వైసీపీ 705,టీడీపీ 627 గోపనపల్లె: వైసీపీ 837,టీడీపీ 565 నూలివీడు:వైసీపీ 1692,టిడిపి 1317చీమలచెరువుపల్లి:వైసీపీ 935,టీడీపీ 725 పులికుంట: వైసీపీ 364,టీడీపీ 165 బొర్రెడ్డిగారిపల్లి: వైసీపీ 756, టీడీపీ 583 తలముడిపి: వైసీపీ 228,టీడీపీ 168 తూముకుంట:వైసీపీ 743, టీడీపీ 1011 గుండ్లచెరువు: వైసీపీ 757,టీడీపీ 1000 గరుగుపల్లి:వైసీపీ 369,టీడీపీ 316 ప్యారంపల్లి:వైసీపీ 665,టీడీపీ 593 ఓట్లు వచ్చాయి.

ప్రభుత్వ దేవాదాయ ఇనాము భూములను కాపాడాలి

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేసినప్పటికీ ఏర్పాటు చేసిన మరుక్షణం ఆ బోర్డులు మాయమైన కూడా వారి పైన ఎలాంటి చర్యలు తీసుకోలేదని దాని వెనక కబ్జాదారుల నుండి ఎంత చేతులు మారాయో అర్థమవుతుందని. అన్నది అర్థమవుతుందని అలాగే బద్వేల్ గోపవరం మధ్యలో ఉన్నటువంటి కోట్లాది రూపాయలు విలువైన ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి సొమ్ము చేసుకుంటుంటే రెవెన్యూ యంత్రాంగం చోద్యం చూస్తూ సహరిస్తుందని ఎమ్మార్వోఆఫీసు ముందరే ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాలను కాపాడలేని దయనీయస్థితిలో రెవెన్యూ వ్యవస్థ కొనసాగుతుందని ఆయన అన్నారు అదే ప్రభుత్వ స్థలంలో పేదవారు రెండు సెంట్లు స్థలంలో గుడిసెలు వేసుకుంటే హుటాహుటిన గోపవరం. బద్వేల్ ఎమ్మార్వో గారు పేదలు ఖాళీ చేయాలని వారి పైన ఉక్కు పాదం మోపడం చర్యలకు పాల్పడడం అదే చర్యలు భూకబ్జాదారుల పైన ఎందుకు తీసుకోవడం లేదని ఆ చర్యలు భూకబ్జాదారులకు వర్తించవ అని అన్నారు అవినీతికి పాల్పడుతున్న విఆర్ఓ జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయాలి అదేవిధంగా భూకబ్జాదాలకు సహకరిస్తున్న బద్వేల్ గోపారం ఎమ్మార్వోల మీద ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కబ్జాకు గురైనటువంటి ప్రభుత్వ స్థలాలను ఆర్డిఓ గారు స్పందించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కాదు కూడదు అంటే భారత కమ్యూనిస్టు పార్టీ సీపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతుందని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు మునిరత్నం. చంద్ర. రవణ. రమణ. మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చల్లా ఆధ్వర్యంలో అన్నదానం



విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కృష్ణాలయ యాదవ సేవా సమితి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ స్థానిక పాతబస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పెద్దఎత్తున నిరాశ్రయులు, పాదచారులు పాల్గొని అన్నదాత చల్లా రాజగోపాల్ మరిన్ని సేవా కార్యక్రమాల ద్వారా ప్రజాభిమానం పొందాలని ఆకాంక్షించారు. చల్లా రాజగోపాల్ ప్రతి శనివారం మరియు పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, మూరబోయిన శ్రీనివాస యాదవ్, సీతంపల్లి రమణ, జయచంద్ర, నల్లం రవిశంకర్, యేసునాథ రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యావ్యాపారంలో ముడి సరుకుగా ఇంటర్ విద్యార్థులు

సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలి :ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి గుజ్జుల వలరాజు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో ప్రభుత్వ నిబంధనలు పక్కనపెట్టి సెలవుదినాల్లో తరగతులు నిర్వహిస్తున్న శనివారం ఏఐఎస్ఎఫ్ పట్టణ సమితి ఆధ్వర్యంలో నారాయణ కళాశాల ముందు విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వలరాజు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పీటర్ ప్రేమ్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్య అత్యంత ఖరీదైన విద్యగా మారి ఈ విద్యా వ్యాపారంలో విద్యార్థుల ముడి సరుకుగా మారారని అన్నారు. సెలవుదినాల్లో కూడ కార్పొరేట్, ప్రైవేటు కళాశాలల ర్యాంకుల కోసం తరగతులు నిర్వహిస్తున్నారని, అంతేకాకుండా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి వేలాది రూపాయలు పుస్తకాలు అమ్ముతూ విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా పట్టణంలోని దీప్తి, గీతం కళాశాలలో స్టేట్ ఎలిజిబులిటీ టెస్ట్, జేఆర్ఎఫ్, అర్హత పొందినటువంటి వాళ్లు కాకుండా కేవలం ఇంటర్, డిగ్రీ, బీటెక్ అయిపోయిన నిరుద్యోగులతో అతి తక్కువ జీతం చెల్లిస్తూ పాఠ్యాంశాలు భోదిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర్నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా అకాడమీ పేర్లతో నియస్, ఫోకస్, ఐయీ, వేదాస్ లాంటి పేర్లతో అక్రమంగా వసూలు చేస్తున్నారని అన్నారు. ఆర్ఐవీ కు ఫోన్‌ద్వారా ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించి ఈ కళాశాల పైన చర్యలు తీసుకుంటామని అన్నారు. నిబంధనలను పాటించని కళాశాలల అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు టోని, బన్నీ, రాకేష్, రాజేష్, జాబీర్, ధనుష్, చార్లెస్, ఆదామ్‌లు పాల్గొన్నారు.

రామోజీరావు మరణం తీవ్ర ఆవేదనకు గురి చేసింది

జనసేన నాయకుడు మాదాసు మురళీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఒక సామాన్య కుటుంబంలో పుట్టి అసామాన్య విజయాలు సాధించిన రామోజీరావు మరణం తీవ్ర ఆవేదనకు గురి చేసిందని స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ నాయకుడు మాదాసు మురళీ రామోజీరావు చిత్రపటానికి పూల మాల వేసి సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షర యోధుడుగా రామోజి తెలుగు రాష్ట్రాలకు, దేశానికి ఎన్నో సేవలు అందించారని, తెలుగువారి జీవితాల్లో అత్యంత ప్రభావవంతమైన ముద్రవేసిన రామోజి తెలుగు ప్రజల ఆస్తి అని ఆయన మరణం తెలుగు ప్రజలకే కాదు దేశానికి కూడ తీరని లోటు సహజ హితం కోసం అనుక్షణం పనిచేసిన ఆయన కీర్తి అజరామరం అన్నారు. ఈనాడు గ్రూపు సంస్థల స్థాపనతో వేలాది మందికి ఉపాధి కల్పించారని అన్నారు. దశాబ్దాల తన ప్రయాణంలో అనుక్షణం ప్రజల మంచి కోసం, సమాజ హితం కోసం ఆయన పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిసి నాయకులు వెంకటకృష్ణ యాదవ్, జనసేన పార్టీ నాయకులు బాలభాస్కర్ రెడ్డి, బిసి నాయకులు మాడిశెట్టి ప్రతాప్, జనసేన నాయకులు లక్ష్మీనారాయణ, గోవిందు, సంజీవ, రాము, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఈ పాఠశాలకు మోక్షం ఎన్నడో..?

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని నర్సన్నపల్లెలో ఉన్న మండల పరిషత్ పాఠశాలలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండటం ఈ పాఠశాలలో సుమారు 40మంది విద్యార్థులు చదువు కుంటూ ఉండటం ఈ పాఠశాలకు మౌళిక సదుపాయాలు అంతత మాత్రమే ఉన్నాయని, గతంలో నాడు నేడు ద్వారా పనులు ప్రారంభమై అరకొర పనులు జరిగి నిధులు లేక పనులు పూర్తికాకపోవడం విద్యార్థులకు మౌళిక సదుపాయాలు సరిలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కాంపౌండ్ వాల్ శాంక్షన్ అయిన పనులు మాత్రం పూర్తిగా కాకపోవడం అధికారుల నిర్లక్ష్యమా అని వారు ప్రశ్నిస్తున్నారు. కాంపౌండ్ వాల్ లేకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని, మధ్యాహ్న భోజనం సమయంలో పక్కనే ఉన్న మురికి కాలువ వద్ద చిన్నారులు భోజనం చేస్తూ ఉండటంతో మురికి వల్ల దోమలు వస్తున్నాయి. పక్కనే మల్లెపల్లె బ్రహ్మంగారి మఠం ప్రధాన రహదారి ఉండటంతో విద్యార్థులు విశ్రాంతి సమయంలో బయటికి రావాలన్న ఇబ్బందులు పడుతున్నారు. చిన్న చిన్న ప్రమాదాలు కూడ జరిగాయి. ఈ పాఠశాలకు కాంపౌండ్ వాల్ పూర్తి చేసి విద్యార్థుల యొక్క సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని కోరుతున్నారు. ఇప్పటికైన పనులు వేగవంతం చేసి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు మౌళిక సదుపాయాలు కాంపౌండ్ వాల్లు పూర్తి చేసి పక్కనే ఉన్న వీధి మురికినీరుని పాఠశాల వైపు రాకుండా చూడాలని విద్యార్థులు తల్లిదండ్రులు తెలియజేస్తున్నారు.

రామోజీరావుకు నివాళులు అర్పించిన ప్రవీణ్‌కుమార్ రెడ్డి

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: పత్రికా రంగంలో నవశకం నిర్మాణ ప్రదాత చెరుకూరి రామోజీరావు మరణించడంతో హైదరాబాద్‌లోని రామోజి ఫిల్మ్ సిటీలో ఆయన పార్థీవదేహానికి టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి నివాళులు అర్పించారు. రామోజీరావు గొప్ప దార్శనికుడు అని ఎంచుకున్న ప్రతి రంగంలోనూ విజయాలను అందుకున్నారని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఆయన ప్రతి వ్యాపారంలో అద్భుతాలు చేసి తెలుగువారికి పేరు తెచ్చారని, అలాగే లక్షలాది మందికి ఉపాధి కల్పించారన్నారు.

సోహెల్‌ను పరామర్శించిన ముక్తియార్, రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: శుక్రవారం రోజున వైసీపీ నాయకుల దాడిలో గాయపడి చికిత్స తీసుకుంటున్న తెలుగుదేశం పార్టీ 19వ వార్డు యువకుడు సోహెల్‌ను మాజీ మున్సిపల్ చైర్మెన్ వీఎస్ ముక్తియార్, మెట్టుపల్లె రామచంద్రారెడ్డిలు ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం పరామర్శించారు. అధైర్యపడవద్దని అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెంట్ వైద్యాధికారిణి కలిసి చికిత్స వివరాలు తెలుసుకున్నారు.

పుట్టాను కలిసిన తేదేపా నాయకుడు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని తోట్లపల్లె పంచాయతీలోని నర్సిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన గుద్దేటి నరసింహారెడ్డి కిట్టు శనివారం హైదరాబాదులో నివాసంలో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నా గెలుపుపై పార్టీ కార్యకర్తలు, నాయకులు అందరూ కృషి చేశారని మండలంలో ఉన్న ప్రతి నాయకునికి, కార్యకర్తలను నియోజకవర్గ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ప్రమాణస్వీకార కార్యక్రమానికి పాల్గొని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గుద్దేటి నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రజాభిమానంతో గెలిచిన పుట్టాకు మంత్రి పదవి రావాలని ఆకాంక్షించారు. ఆయనకు ప్రజల ఆశీస్సులతో, వీరబ్రహ్మేంద్ర స్వామి ఆశీస్సులతో ఎన్నో పదవులు అధిరోహించాలని అన్నారు.

అలుపెరగని అక్షర యోధుడు రామోజీరావు

విశాలాంధ్ర – వేంపల్లి : సమాజ హితమే ఊపిరిగా తన అక్షరాలతో పత్రికలు ఉన్నది ప్రభుత్వాలతో పని చేయించడానికే అని నిరూపించిన వ్యక్తి రామోజీ రావు అని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ అన్నారు. ఆ మేరకు శనివారం వేంపల్లి లో స్థానిక ఎన్ డి యే నేతలు సుస్మా, పసుపులేటి వీరభద్ర,డాక్టర్ హరీష్ లతో కలసి రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం మాట్లాడుతూ పత్రికారంగం లో విప్లవాత్మక మార్పులు తెచ్చారని చెప్పారు. సమాజ హితమే ఊపిరిగా అనునిత్యం ప్రజా సమస్యలను తన అక్షరాలకు రూపం ఇచ్చి ప్రభుత్వాలతో పనులు చేయించిన వ్యక్తి ఆయన అని అన్నారు. సమాజంలో జరిగిన అనేక యాదార్ధ సంఘటన ల ఆధారంగా సినిమాలను నిర్మించిన నిర్మాత అని అన్నారు.విపుల పత్రిక ద్వారా ప్రపంచ సాహిత్యాన్ని తెలుగు వారికి అందించిన పాఠక మిత్రుడు అని అన్నారు.తన పత్రిక సంస్థ ద్వారా వేలాదిమంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి తెలుగు పత్రికా రంగాన్ని క్రొత్త పుంతలు త్రొక్కించిన ఘనత రామోజీరావు గారిది అని అన్నారు. సమాజానికి ఆయన చేసిన సేవలను ప్రభుత్వం గుర్తించి 5 నంది అవార్డులు ,పద్మ విభూషణ్ అవార్డులు ఇచ్చి సత్కరించడం జరిగింది అని చెప్పారు.ఒక సామాన్యుడు కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించి యువతకు మార్గదర్శంగా నిలిచిన వ్యక్తి అని అన్నారు. కార్యక్రమం లో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ సునీల్ కుమార్, రాజుల శివ ,నామా చరణ్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ఓట్లు వేసి గెలిపించిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు

విశాలాంధ్ర – రైల్వేకోడూరు: కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్ కు ఓట్లు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించిన ఓటర్లందరికి కూటమి నాయకులు పోతురాజు నవీన్, బత్తిన ఆనంద్ యాదవ్, నార్జాల హేమ్ రాజ్,లాల్ భాష ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శనివారం రంగనాయకుల పేటలో గుర్రంపాటి మణి యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వైభవంగా సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయులు, నియోజకవర్గ ఇంచార్జి ముక్కరూపానందరెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఆధ్వర్యంలో నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపిస్తామన్నారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు ఇక అభివృద్ధికే ప్రాధాన్యం ఇస్తామన్నారు.కూటమి గెలుపుతో నాయకుల పైన మరింత బాధ్యత పెరిగిందన్నారు. శక్తి వంచన లేకుండా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.అభివృద్ధే మా లక్ష్యం అని శబధం చేశారు. పార్టీలకు,కులాలకు అతీతంగా అందరికీ సామాజిక న్యాయం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అంకిపల్లె భువనేశ్వర్, జి మణి దీప్తి కుమార్, మంజులమ్మ పరుపుల సుభాన్, గౌస్ తదితరులు పాల్గొని ఓటర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఉపేక్షించం: సిఐ

విశాలాంధ్ర –పులివెందుల: శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే ఉపేక్షించమని సీఐ సురేష్ రెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికగా తప్పుడు లేదా రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయ వ్యక్తుల విగ్రహాలు, ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు ధ్వంసం చేసే వారిని ఎట్టి పరిస్థితిలో వదిలేది లేదన్నారు. ప్రజాశాంతికి భంగం కలిగించిన లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన ఉపేక్షించమన్నారు. ప్రభుత్వ ఆస్తులు ప్రజల సొత్తు కాబట్టి వాటిని రక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడికి ఉందన్నారు. సమాజంలో శాంతి, సమరసతని కాపాడటం మనందరి బాధ్యతని, సోషల్ మీడియా లేదా వాట్సాప్ లలో ఎటువంటి విద్వేషాలు రెచ్చగొట్టే సందేశాలు, ఫోటోలు పోస్ట్ చేస్తే గ్రూప్ అడ్మిన్స్ వారే పూర్తి బాధ్యత వహించాల్సి ఉందన్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాలలో కొందరు రెచ్చగొట్టే పోస్టులు పెడుతున్నారని ఇలాంటి పోస్టులు వ్యాపింపచేయడం ద్వారా ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నారని తెలిపారు. గ్రూపులలో ఎవరైనా ప్రజాశాంతికి విఘాతం కలిగించే విధంగా పోస్ట్ చేస్తే వారిపైనే కాకుండా గ్రూప్ అడ్మిన్ లపై కూడా చట్ట పరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు. వివాదాస్పద విషయాలు లేదా తప్పుదారిపట్టించే సమాచారం పంపినవారిని గ్రూప్ నుండి వెంటనే తొలగించాలని. అసత్య ప్రచారాలు, విద్వేషాలను ప్రోత్సహించే పోస్టులు సృష్టించడం చట్టవిరుద్ధమన్నారు రెచ్చగొట్టే పోస్టులు, ఫోటోలు, వీడియోలను షేర్ చేయడం లేదా స్టేటస్‌లుగా పెట్టడం నిషిద్ధం. వాట్సాప్ గ్రూప్ అడ్మిన్లు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాజకీయ విగ్రహాలు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆస్తుల ధ్వంసం చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇలాంటి చర్యలు సామాజిక శాంతి భద్రతలకు ప్రమాదకరం కావున, వీటిని పూర్తిగా అరికట్టడమే లక్ష్యమన్నారు. ఆస్తులు ధ్వంసం చేయడం ద్వారా సామాజిక కల్లోలాలు సృష్టించబడతాయన్నారు. ప్రజల్లో భయం, ఆందోళన, అసురక్షిత భావాలను పెంచుతుందని వెల్లడించారు. ఇలాంటి చర్యలు సమాజంలో సంఘీభావాన్ని దెబ్బతీస్తాయన్నారు. ప్రభుత్వ ఆస్తులు ప్రజల సొత్తు కాబట్టి వాటిని రక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడికి ఉందన్నారు. ప్రైవేట్ ఆస్తులు వ్యక్తిగత సంపద, కష్టార్జితం. వాటిని ధ్వంసం చేయడం వారి ఆర్థిక స్థితిని తీవ్రంగా ప్రభావితం చేస్తుందన్నారు. ఆస్తులు ధ్వంసం చేయడం ద్వారా వ్యక్తిగత హక్కులను ఉల్లంఘించడం అవుతుందని పేర్కొన్నారు. ఆస్తులు ధ్వంసం చేయడం వంటి చర్యలు సమాజంలో విభేదాలు, విభజనలకు కారణమవుతాయి అని హెచ్చరించారు. సామాజిక సామరస్యాన్ని కాపాడుకోవడానికి ఇలాంటి చర్యలను తక్షణమే అరికట్టడం అవసరమన్నారు. రాజకీయ విగ్రహాలు, ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులు ధ్వంసం చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలేది లేదని ఇలాంటి నేరగాళ్లను గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడవచ్చుఅన్నారు.. ప్రజలు సామాజిక శాంతి భద్రతలను కాపాడుకోవడానికి సహకరించాలని, ఇలాంటి నేరచర్యలను అరికట్టాలని ప్రజలను సీఐ కోరారు.

రామోజీరావు మరణం పత్రిక రంగానికి తీరనిలోటు

విశాలాంధ్ర – సుండుపల్లె : ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు మరణం పత్రిక రంగానికి తీరని లోటని జనతా దళ్ పార్టీ నేషనల్ కౌన్సిల్ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. రామోజీరావు అతి సామాన్య కుటుంబంలో పుట్టి తన నిరంతర శ్రమ,కృషి, పట్టుదలతో,అనితర ప్రతిభతో పత్రిక రంగంలో ఉన్నత శిఖరాలకు చేరుకున్న గొప్ప మనిషి యని ఆయన కొనియాడారు.ఈ సమాజంలో మరుగున పడిన మారుమూల ప్రాంతాల్లో ఉన్న మట్టిలో మాణిక్యం లాంటి మహోన్నత వ్యక్తిత్వం గల మనుషుల ప్రపంచానికి పరిచయం చేయడంతో పాటు,అతి సామాన్యమైన మనుషులను సైతం,తన మీడియా ద్వారా వెలుగులోకి తేవడం, మారుమూల గ్రామాల్లోని సమస్యలు సైతం ప్రభుత్వాలకు, బాహ్య ప్రపంచానికి చాటి చెప్పడం విజయవంతంగా నిర్వహించారని ఆయన గుర్తు చేశారు.రామోజీరావు సేవలు మరువలేనివని,సమాజం మీద చెరగని ముద్ర వేసుకున్నారని ఆయన తెలిపారు.

రామోజీరావుకు మృతికి ఘన నివాళులు అర్పించిన టిడిపి శ్రేణులు

విశాలాంధ్ర – సుండుపల్లె : మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు, మాలేపాటి శివరాం నాయుడు, సురేష్ నాయుడు, ఎల్ వి రమణ సుబ్బరాము,రెడ్డయ్య, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనాడు గ్రూప్ ఆఫ్ సంస్థల అధినేత రామోజీరావు సామాన్య కుటుంబంలో జన్మించి దేశంలోనే అత్యున్నత స్థానానికి ఎదిగిన రామోజీ రావు జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం. అక్షరానికి సామాజిక బాధ్యత ఉందని నిరూపించిన రామోజీ రావు లేని లోటు తీర్చలేనిది. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు.సుండుపల్లి మండలం తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అట్లూరులో రామోజీరావుకు ఘన నివాళులు

విశాలాంధ్ర-అట్లూరు : తెలుగుదేశం పార్టీ అట్లూరు మండల పార్టీ కార్యాలయంలో రామోజీరావుకు తెలుగు దేశం పార్టీ కూటమి నాయకులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామోజీరావు చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. అనంతరం అట్లూరు మండల పార్టీ ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు జయకృష్ణారెడ్డి మాట్లాడుతూ పత్రికా రంగంలో ఒక కొత్త ఒరవడి సృష్టించి ఎందరో యువకులకు జీవనోపాధి కల్పించి ఆదర్శంగా నిలిచి అంచలంచలుగా ఎదిగి మీడియా రంగంలో మొగల్ రామోజీరావుగా ఎదిగి ఈరోజు ఆయన మరణం పట్ల వారు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రుషికేశవ,మహేశ్వర్ రెడ్డి, నారాయణరెడ్డి, రాజ శేఖర్ రెడ్డి, చిలిపి కృష్ణారెడ్డి, సుధాకర్ రెడ్డి, నర్సారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, పరమేష్ యాదవ్ ,ఈరి రవి, చిన్న,పత్రికా విలేకరులు లక్ష్మీనారాయణ, ప్రద్యుమ్న రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్షర యోధుడు రామోజీరావుకు నీరాజనాలు

ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :సామాన్యమైన పేద కుటుంబం నుంచి ప్రపంచం గుర్తించే స్థాయికి ఎదిగిన రామోజీరావును ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి తెలిపారు. రామోజీరావు మరణం తెలుగు రాష్ట్ర ప్రజలకు తీరని లోటని ఆయన వ్యాఖ్యానించారు. అర్‌సిపి కార్యాలయంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్, విజయ్ కుమార్ తో కలసి ఆయనకు నివాళులర్పించారు. ప్రజానాట్య మండలి, విశాలాంధ్ర పత్రిక లోనూ పనిచేసి జర్నలిజం ప్రజలను మేల్కొలపాలని, చైతన్య పరచాలన్న సదుఉద్దేశంతో విలువలతో కూడిన ఈనాడు పేపర్ ప్రచురించడంతోపాటు, ఈనాడు సంస్థల పేరుతో అనేక రంగాలను నెలకొల్పి ఉపాధి కల్పిస్తూ వేలాది కుటుంబలలో వెలుగులు నింపరని వ్యాపారాలతో వేలాది మందికి ఉపాధికి కారకుడయ్యాడని ఆయన తెలిపారు. రామోజీరావు నిబద్ధత కలిగి విలువలతో జీవించారని ఆ జీవితం అనేక మందికి మార్గదర్శకం కానుందని రామోజీరావు లేదున్న లోటును ఎవరు పూడ్చలేరని ఆయన తెలిపారు.

వచ్చే నెలాఖరున ఎస్ పిఎఫ్ ఆవిర్భావ సభ

విశాలాంధ్ర -పులివెందుల: వచ్చే నెల జూలై 31వ తేదీన కడప నగరం పరిధిలోని ప్రెస్ క్లబ్ నందు స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆవిర్భావ సభ నిర్వహించనున్నట్లు, ఈ సభను సంబంధిత ప్రతినిధులు అందరూ విజయవంతం చేయాలని ఎస్ పిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీఎఫ్ అనుబంధ సంస్థలైన స్టూడెంట్ ప్రొటెక్షన్ ఫోర్స్, సొసైటీ ప్రొటెక్షన్ ఫ్రంట్, ఎస్పీఎఫ్ టీవీ ఛానల్ ఏ ఎస్ ఓ అసోసియేషన్ ఆఫ్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ లో నాయకులు సభ్యులందరూ కదలి రావాలని తెలియజేశారు. ఈ సభకు జాతీయ రాష్ట్ర లలో ఉన్న ఎస్పీ ఎఫ్ అనుబంధ సంఘాల సభ్యులు నాయకులు అందరు కూడా కదిలి రావాలని పిలుపునిచ్చారు.అలాగే సంఘంలో ఉన్న సభ్యులు నిజాయితీ,నిబద్ధతతో సేవాతత్పరతో విద్యార్థుల సమస్యలు, యువతనిరుద్యోగ సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించాలని ఆయా రంగాలలో వస్తున్నటువంటి సమస్యలపై ఎప్పటికప్పుడు పాలకవర్గాల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార మార్గాలను చూపే దిశగా పాలకవర్గాలపై ఒత్తిడి తెచ్చే విధంగా ఉద్యమ కార్యరూపం ఉండాలని తెలిపారు. అదేవిధంగా కడప జిల్లాలోని ఉక్కు పరిశ్రమ సాధన కోసంఅన్ని వర్గాలను కలుపుకొని ఉద్యమ ప్రణాళికలు రూపొందించాలని విభజన హామీల సాధన కోసం విస్తృత ఉద్యమాన్ని నిర్వహించుకుందామని పైడిపల్లి కిషోర్ తెలియజేశారు.

రామోజీరావు మృతి బాధాకరం

విశాలాంధ్ర - వేంపల్లి: ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మృతి బాధాకరమని అది రాజ్యసభ సభ్యులు తులసి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ పద్మ విభూషణ్ రామోజీ రావు పరమపదించదం బాధాకరమని తెలిపారు. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలిగా అభివర్ణించారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శం, అనుసరణీయమన్నారు.ఆయన ఆత్మకు శాంతి నీ భగవంతుడు ప్రసాధించాలని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నట్లు తులసిరెడ్డి ప్రకటించారు.

అన్నదాన పథకానికి విరాళం

విశాలాంధ్ర - పులివెందుల: పులివెందుల నియోజకవర్గం చక్రాయపేట మండలం గండి క్షేత్రములో నిర్వహించే శాశ్వత అన్నదాన పథకానికి బెంగళూరు వాస్తవ్యులు సదిపిరాళ్ల సురేష్ కుమార్ రెడ్డి మాధవీలత దంపతుల కుమార్తె మానసిరెడ్డి రూ.3,00, 11లు విరాళం అందజేసినట్లు ఈవో ముకుందరెడ్డి తెలిపారు. ఆ మేరకు బెంగళూరునుండి చక్రాయపేట ఏపీజీబీ లోని దేవస్థానం బ్యాంకు అకౌంటుకు జమ చేసినట్లు వెల్లడించారు. వీరి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో క్షేమంగా వుండాలని వారి పేరుమీద అర్చన చేయించినట్లు తెలిపారు.

శ్రీ మాతమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రానికి సమీపంలోని పెద్ద మాదిగపల్లిలో వెలిసిన శ్రీ మాతమ్మ తల్లి ఆలయంలో తిరుణాల మహోత్సవంలో భాగంగా ఉదయం నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకురాలు మాజీ జెడ్పిటిసి యర్రపురెడ్డి జయమ్మ ప్రత్యేక పూజలు, హోమాలు అభిషేకాలు నిర్వహించారు.

జాబ్ మేళా ద్వారా 97 మందికి ఉద్యోగాలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పట్టణంలోని వెలుగు కార్యాలయంలో శనివారం జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. డిఆర్డీఏ, సీడాప్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో యువతీ, యువకులకు ఆల్డిక్సన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎలక్ట్రానిక్ కంపెనీ యందు ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. పోరుమామిళ్ల, కాశినాయన, కలసపాడు మండలాల నుంచి అధిక సంఖ్యలో నిరుద్యోగ యువతీ, యువకులు హాజరుకావడం జరిగింది.10 వ తరగతి నుంచి, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, బి టెక్ అర్హత కల్గిన 120 మంది నిరుద్యోగ యువతీ, యువకులు ఇంటర్వ్యూలో పాల్గొనడం జరిగిందని, అందులో అర్హత కల్గిన 97 మందిని ఎంపిక చేయడం జరిగిందని, వీరందరికి జూన్ 10 వ తేదీన ఉద్యోగాల్లో జాయిన్ చేసుకొని ఐడి లు కూడా ఇవ్వడం జరుగురుందని సీడాప్ జెసీఓ ఆంజనేయులు చెప్పడం జరిగింది. ఎంపికయిన వారి అర్హతను, అనుభవాన్ని బట్టి జీతాభత్యాలు ఉంటాయని సంస్థ ప్రతినిధులు అంటున్నారు. ఉద్యోగ భద్రత ఉంటుందని, మంచి భవిష్యత్తు ఉంటుందని జెసీఓ చెప్తున్నారు. సీడాప్ ఆధ్వర్యంలో రెగ్యులర్ గా వివిధ కంపెనీలకు సంబంధించిన వారు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు :ఎస్ఐ వెంకటప్రసాద్

విశాలాంధ్ర-గాలివీడు: శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని ఎస్సై వెంకటప్రసాద్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని బోరెడ్డిగారిపల్లె, నూలివీడు, గాలివీడు,గోరాన్ చెరువు గ్రామాల్లో బీఎస్ఎఫ్ భద్రత దళాలలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ఫలితాల దృష్ట్యా గ్రామాల్లో దూషణలు, పరస్పర దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.గెలుపోటములు సమానంగా స్వీకరించాలని,గ్రామాల్లో ప్రశాంత వాతావరణానికి అందరూ సహకరించాలని సూచించారు.ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,కేంద్ర బలగాలు పాల్గొన్నాయి.ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతూ ఉంటుందని అన్నారు.

రామోజీరావు భావితరాలకు మార్గదర్శి

రామోజీరావు చిత్రపటానికి నివాళులు అర్పించిన చమర్తి

విశాలాంధ్ర -రాజంపేట: తెలుగు పత్రికా రంగంలో రామోజీరావు మకుటం లేని మహారాజు అని,తెలుగులోనే కాదు దేశ పత్రిక రంగంలో ఓ కొత్తని సృష్టించారని అక్షర యోధుడు రామోజీరావు మరణం మీడియా,సినీ పారిశ్రామిక రంగానికి తీరని లోటు అని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.వారి మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి చిత్రపటానికి తన క్యాంపు కార్యాలయం నందు నివాళులు అర్పించారు. రామోజీరావు మరణం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే కాదు దేశానికి కూడా తీరని లోటు అన్నారు. ఈనాడు గ్రూప్ సంస్థల స్థాపనతో ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాదిమందికి ఉపాధి కల్పించారన్నారు.ఎన్నో సవాలను సమస్యలను అధిగమించి ఎక్కడా తలవంచకుండా రామోజీరావు గారు విలువలతో సంస్థలు నడిపిన విధానం ఎందరికో ఆదర్శప్రాయమన్నారు. చిత్ర సీమలో ఉషోదయ కిరణాలను ప్రసరింపజేస్తూ,ప్రపంచంలోనే అతిపెద్ద స్టూడియోగా రామోజీ ఫిలిం సిటీని తెలుగు నేలపై నెలకొల్పిన గొప్ప మహోన్నత వ్యక్తి రామోజీరావు అని తెలుగు ప్రజలు మంచి నాయకుడిని కోల్పోయామని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు,పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు,బిజెపి పార్లమెంట్ నాయకులు చమర్తి మహేష్ రాజు,ఒంటిమిట్ట హరినాథ్ రెడ్డి,శేషారెడ్డి, రాజంపేట పట్టణ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి కరీమ్ టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్,తెలుగు యువత పార్లమెంటు ఉపాధ్యక్షులు జగదాభి పాండురాజు,తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి సింగన పరశురాం నాయుడు,తెలుగు యువత పార్లమెంట్ సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ సూర్యనారాయణ రాజు,యువ నాయకులు నాగేంద్ర తులసి,హరికృష్ణ,గురు నాయుడు,శంకర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీఏ కూటమి నూతన ప్రభుత్వానికి శుభాకాంక్షలు

కడప హెచ్పీసీఎల్ డిపో ఆయిల్ డ్రైవర్ అండ్ హెల్పర్ యూనియన్ ప్రెసిడెంట్ షరీఫ్ హుస్సేన్

విశాలాంధ్ర- సిద్ధవటం : సిద్ధవటం మండలం కడప చెన్నై రహదారి హెచ్పిసిఎల్ వద్ద శనివారం డ్రైవర్స్ యూనియన్ ప్రెసిడెంట్ షరీఫ్ హుస్సేన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని ముఖ్యంగా మా సమస్యలపై గత ప్రభుత్వంలో ఎన్నో సమస్యలు చెప్పుకున్న కూడా నమస్కారం జరగలేదని మా డ్రైవర్స్ గురించి ప్రమాద బీమా హెల్త్ ఇన్సూరెన్స్ విద్యా రుణాలు వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలకు ప్రభుత్వం చొరవ చూపాలని డ్రైవర్లను ఓనర్లు చేసే లక్ష్యంతో వాహన కొనుగోళ్లకు 4 లక్ష వరకు పొందే రుణాలపై 5% పైబడి వడ్డీ ప్రతి డ్రైవర్ కు హెవీ లైసెన్స్ కలిగిన ప్రతి డ్రైవర్ కు ప్రతి సంవత్సరం15 వేల ఆర్థిక సహాయం మంజూరు చేసే విధంగా ప్రభుత్వం సహాయం చేయాలని డిపో ఆయిల్ డ్రైవర్ అండ్ హెల్పర్ యూనియన్ ప్రెసిడెంట్ షరీఫ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురుడ్రైవర్స్ పాల్గొన్నారు.

అమీర్ బాబుకు అభినందనలు : కొండ సుబ్బయ్య

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జగన్మోహన్ రెడ్డి అరాచకా పాలనలో టిడిపి అనే మాట కూడా వినపడకుండా చేసిన ఆ రోజుల్లోనే నేనున్నాను అంటూ ఆయన శక్తికి మించి టిడిపి పార్టీ ఆదేశాలు అమలుపరుస్తూ క్యాడర్ను కాపాడుకున్న ఘనత అది ఒక అమీర్ బాబు గారికె చెందుతుందని కడప నగర టిడిపి ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య మాట్లాడుతూ తర్వాత కొన్ని ప్రత్యేక కారణాల వలన చంద్రబాబు గారి ఆలోచనలతో మహిళ అయితే బాగుంటుందని లేడీ డైనమిక్ లీడర్ అయినటువంటి శ్రీమతి రెడ్డప్ప గారి మాధవ రెడ్డి గారికి కడప అసెంబ్లీ సీటు కేటాయించడం ఆమె ఎక్కువగా క్యాడర్ను పెంచుకొని ఉరకలెత్తే విధంగా చేయడం ఆమెకు తక్కువ సమయం ఉన్న ఎక్కువ కష్టపడి కడప నియోజకవర్గ అంతా తిరిగి అన్ని రకాల ప్రజల మనసును గెలుచుకొని వారి నోటి ద్వారా లేడీ ఫైర్ బ్రాండ్ అనిపించుకుంది తక్కువ శాతం శత్రువులు ఓవర్ చేస్తుంది అన్నా ఎక్కువ శాతం అభిమానులు సంపాదించుకుని ఇంత భారీ మెజార్టీతో గెలవడం ఇది వారికే సాధ్యం ఈ గెలుపు చారిత్రార్థకం అని అంటూ చిన్న సూచన యుహాలు ప్రతి యుహాలతో ఎవరివైనా కొన్ని పొరపాటు జరిగి ఉండొచ్చు కానీ యుద్ధంలో మీరు గెలిచారు ఇప్పుడు మీ పైన ఎక్కువ బాధ్యత పెరిగింది కనుక మీరు పాత కొత్త అందరినీ కలుపుకొని పార్టీ కోసం నిరంతరం కష్టపడిన వారికి తగిన గుర్తింపు కలిగించే విధంగా చేస్తూ పార్టీ నీ మరింత బలోపేతం చేసుకుంటూ కడప నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తూ శత్రువులతో కూడా శభాష్ అనిపించుకోవాలని కొండ సుబ్బయ్య అన్నారు ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా అధికార ప్రతినిధి కటారి స్వర్ణలత రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

రామోజీరావు మృతి చాలా బాధాకరమైన విషయం

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక రైల్వే గేట్ సమీపంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోజిల్లా మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాషా టిడిపి శ్రేణులు మాట్లాడుతూ ఈనాడు పత్రిక అధిపతి రామోజీ రావు మృతి చాలా బాధాకరమైన విషయమని అన్నారు. పత్రికా రంగానికి విలువ గౌరవం రామోజీరావు ద్వారానే దక్కిందని ఈనాడు పత్రిక ఏ ప్రభుత్వానికి ఏ పార్టీకి కొమ్ము కాయక ప్రజాసమస్యలపై దృష్టి సారించి ప్రజల పత్రిక గా పేరు పొందిందన్నారు.. అన్నారు అంతకుముందే రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గండి నారాయణ. రాఘవ రెడ్డి. ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి నీలాపురం సుబ్బారెడ్డి. సుబ్బరాయుడు. పాచికలపాడు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా మెలగండి..

చిన్న చౌక్ పి.ఎస్ లో పీస్ కమిటీ సమావేశంలో

స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్పీ ఎన్.సుధాకర్

విశాలాంధ్ర -కడప : గొడవలు, అల్లర్ల జోలికెళ్లకుండా ప్రశాంతంగా ఉండాలని స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్పీ ఎన్.సుధాకర్ విజ్ఞప్తి చేశారు. శనివారం సాయంత్రం స్థానిక చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు.. ఎన్నికల ఘట్టం పూర్తిగా ముగిసిందని... వాటిని మరచి ఒకరికొకరు సుహృద్భావ వాతావరణంలో జీవించాలని కోరారు. ఘర్షణలు, హింసాత్మక ఘటనల జోలికెళ్లి కేసుల్లో ఇరుక్కుపోవద్దని సూచించారు. ఏవైనా సమస్యలుంటే పోలీసుల ద్వారా చట్టపరిధిలో పరిష్కరించుకోవాలన్నారు. నగరంలో ప్రశాంతత లోపించే విధంగా వ్యవహరిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో చిన్న చౌక్ సి.ఐ నరసింహా రెడ్డి, ఎస్.ఐ లు రవి కుమార్, మహమ్మద్ రఫీ, స్టేషన్ పరిధిలోని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, మత పెద్దలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాజెక్ట్ ఎక్స్పోలో ప్రతిభ కనబర్చిన మిట్స్ విద్యార్థులు

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు బి.టెక్ మొదటి సంవత్సరము చదువుతున్న విద్యార్థులు గూడూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన జాతీయ స్థాయి ప్రాజెక్ట్ ఎక్స్పో పోటీలలో ప్రతిభ కనపరచి మొదటి బహుమతి సాధించారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలియజేశారు. బి.టెక్ మొదటి సంవత్సరము ఈసీఈ, మెకానికల్ ఇంజనీరింగ్ మరియు ఈఈఈ మొదటి సంవత్సరము చదువుతున్న జి.జుబేర్, వి.థామస్, కీర్తి, నవాజ్, ప్రవల్లిక, రమేష్, హేమంత్ మరియు జాహ్నవి లు ఈ పోటీలలో పాల్గొన్నారు. వారు తయారు చేసిన ప్రాజెక్టులను ఈ ఎక్స్పో లో ప్రదర్శించి ప్రతిభ కనబర్చడంతో ఈ విద్యార్థులకు మొదటి, రెండు బహుమతులు మరియు రెండవ బహుమతిని గెలుపొందినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. బి.టెక్ మొదటి సంవత్సరము లోనే ఈ విద్యార్థులు స్మార్ట్ సస్టైనబుల్ కూలర్, స్మార్ట్ సస్టైనబుల్ హెల్మెట్ మరియు సోలార్ మరియు ఫెడల్ ఆపరేటెడ్ మిల్లెట్లు గ్రైండింగ్ మెషిన్ లు కనిపెట్టి అందరిని ఆకర్షించినట్లు పేర్కొన్నారు. ప్రతిభ కనపరిచిన ఈ విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేయడం తో పాటు కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, వర్క్ షాప్ హెడ్ డాక్టర్ లక్ష్మణ్ రావు, తదితరులు అభినందనలు తెలియజేసారు.

నల్లారి దంపతులకు మక్కా ప్రసాదాన్ని అందజేసిన మొహమ్మద్ రఫీ

విశాలాంధ్ర-పీలేరు:- తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందాలని ప్రపంచ ముస్లిం ల పవిత్ర పుణ్యక్షేత్రం అయిన సౌదీ అరేబియా దేశంలోని మక్కాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన మైనార్టీ సోదరుడు మొహమ్మద్ రఫీ,ఆయన మక్కాలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొని సందర్శన అనంతరం నగిరిపల్లె లో నల్లారి దంపతులు కిషోర్ కుమార్ రెడ్డి ఆయన సతీమణి తనూజా రెడ్డిను కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం అక్కడి నుండి పవిత్ర జలం (జమ్ జమ్)వాటర్ ఖర్జూరం ప్రత్యేక ప్రసాదాలు దంపతులకు అందజేశారు.

కొల్లు రవీంద్రను కలిసిన బెస్త సంఘం అధ్యక్షుడు

విశాలాంధ్ర-మదనపల్లి : ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్ డిఎ కూటమి తరఫున తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఘన విజయం సాధించిన మాజీమంత్రి టిడిపి ఎమ్మెల్యే కొల్లు రవీంద్రను బెస్త సంక్షేమ సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు రమణ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. కొల్లు రవీంద్ర కు పూలమాలవేసి, పుష్పగుచ్ఛం ఇచ్చి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ బెస్తల సంక్షేమం, అభివృద్ధికి తోడ్పడాలని కొల్లు రవీంద్రను కోరారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించిన ఆయన ఖచ్చితంగా అభివృద్ధి చేయడంతో పాటు అన్ని విధాల ఆదుకుని అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

రామోజీరావుకు ఎమ్మెల్యే షాజహాన్ భాష ఘన నివాళి

విశాలాంధ్ర- మదనపల్లి : ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు శనివారం మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ భాష హైదరాబాద్ కు వెళ్లారు. రామోజీ ఫిల్మ్ సిటీలోని రామోజీరావు మృతదేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఎంతో పట్టుదల కృషి ఉన్న మహోన్నత వ్యక్తి రామోజీరావు అని, ఎన్నో వేల కుటుంబాలకు ఉపాధి చూపిన మహోన్నత వ్యక్తి అని షాజహాన్ భాష రామోజీరావును కొనియాడారు. రెండు తెలుగు రాష్ట్రాలు ఓ గొప్ప వ్యక్తి ని కోల్పోయామని బరువెక్కిన హృదయం తో అన్నారు. రామోజీరావు లేని లోటు పూడ్చలేనిదని ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. రామోజీరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

మదనపల్లె లో తేదేపా నాయకుల ఘన నివాళి

రామోజీరావు మరణానంతరం మదనపల్లె లో తెలుగుదేశం నాయకులు పార్టీ కార్యాలయం లో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. రామోజీరావు అమర్ రహే అంటూ నినదించారు. టిడిపి యువ నాయకుడు జునైద్ అక్బరీ మాట్లాడుతూ ఓ మహోన్నత వ్యక్తి ని కోల్పోయామన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమం లో నాయకులు ఎస్ఎ మస్తాన్, షంషీర్, నాగూర్ వల్లి, శ్రీరామ రామాంజనేయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నీట్ ఫలితాల్లో అవకతవకలపై దర్యాప్తు చేపట్టాలి

సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఉన్నత స్థాయి విచారణ జరపాలి

ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ డిమాండ్

విశాలాంధ్ర- పీలేరు:-నీట్ ఫలితాల్లో అవకతవకలు జరిగాయంటూ వస్తున్న ఆరోపణలపై వెంటనే దర్యాప్తు చేపట్టాలని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల. అమృత్ తేజ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే సెంటర్లో పరీక్ష రాసిన ఆరుగురికి 720/720 మార్కులు రావడం అనుమానాలకు తావిస్తోందని అన్నారు.తొలుత ప్రశ్నపత్రం లీకైందని, ఇప్పుడు ఫలితాల్లో స్కామ్ జరిగిందని ఆరోపించారు.ఈ అనుమానాలను నివృత్తి చేసే బాధ్యత కేంద్రంపై ఉందన్నారు. విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని విమర్శించారు. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఉన్నత స్థాయి విచారణ జరపాలని ఎన్.ఎస్.యూ.ఐ డిమాండ్ చేస్తోంది అని తెలిపారు.లేని పక్షంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

నోబుల్ టీచర్స్ అసోసియేషన్ సంబరాలు

విశాలాంధ్ర- పీలేరు:- నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇది ఉద్యోగ విజయం గా భావిస్తూ ఈరోజు పీలేరు స్థానిక టీటీడీ కళ్యాణ మండపం నందు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు గత ప్రభుత్వంలో ఎన్నో అనాలోచితం నిర్ణయాల వలన విద్యా వ్యవస్థ నిర్వీర్యం అయిపోయింది. ప్రస్తుతం ఏర్పడుతున్న నూతన ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో బలోపేతం అవుతాయని విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందని అలాగే ఉద్యోగస్తులతో స్నేహపూర్వకంగా మెలిగే ప్రభుత్వంగా భావిస్తున్నామని రాబోయే కాలంలో ఉద్యోగస్తులకు ఎటువంటి ఆర్థికపరమైనటువంటి నష్టం గానీ ఉద్యోగపరమైనటువంటి నష్టంగాని కలగజేయరని భావిస్తున్నామని తెలియజేశారు విద్యావ్యవస్థలో చాలా మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉంది అదేవిధంగా పూర్వ వైభవాన్ని ప్రభుత్వ పాఠశాలకు తీసుకురావాలని ఈ సందర్భంగా ఎన్ టి ఏ నాయకులు ఏం రెడ్డి రమేష్ బాబు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మరియు రాష్ట్ర కార్యదర్శి పోతంశెట్టి రమేష్ అదేవిధంగా పచ్చార్ల సుధాకర్ డిమాండ్ చేశారు ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్యను అందించి తెలుగు మీడియం కూడా తిరిగి తీసుకురావాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తరిగొండ సురేష్ కుమార్ మాట్లాడుతూ విద్యావ్యవస్థలోనే యాప్స్ రద్దుచేసి ఉపాధ్యాయులను వత్తిడి నుంచి కాపాడాలని తెలియజేస్తూ గత ప్రభుత్వం తీసుకున్నటువంటి 117 జీవోను రద్దు చేసి ఒకటి నుంచి ఐదు వరకు ఒక పాఠశాలలోనూ ,6 నుంచి 10 వరకు ఒక పాఠశాలను విద్యార్థులు ఉండే విధంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు అదేవిధంగా నాడు నేడు వ్యవస్థలో జరిగినటువంటి అవకతవకలకు ప్రధానోపాధ్యాయులను బాధ్యులను చేయకుండా కాంట్రాక్టర్లపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనితెలిపారు. గత ప్రభుత్వం ఉద్యోగుల బకాయిలు పెండింగ్ లో పెట్టిందని పెండింగ్ బకాయిలు విడుదల చేయుటకు నూతన ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. అలాగే నూతన పిఆర్ సీ, డి ఏ, సీపీయస్ రద్దు విధానం పై సానుకూలంగా స్పందించాలని కోరారు.

అంబరాన్నంటిన టిడిపి సంబరాలు

విశాలాంధ్ర-జలదంకి: జలదంకి మండలం టిడిపి నేతలు శనివారం జలదంకి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సంబరాలు మిన్నంటాయి. మండలం నలుమూలాల నుంచి తెలుగుదేశం, జనసేన బిజెపి నేతలు తరలి రాగా, తెలుగుదేశం పార్టీ విజయోత్సవాలు ఎంతో ఘనంగా జరిగాయి. మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పులిగుంట మధు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఆద్యంతం ఎంతో ఉత్సాహంగా సాగింది. ఎంతో అనుభవం ఉన్న ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి మరల ముఖ్యమంత్రి కావడం రాష్ట్రం చేసుకున్న అదృష్టంగా పేర్కొన్నారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టిడిపి విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పాదాభివందనం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు వంటేరు జయచంద్ర రెడ్డి, నాయకులు పూనూరు భాస్కర్ రెడ్డి, కంచర్ల వినోద్, నిమ్మలపల్లి రామచైతన్య, తిరుమలరెడ్డి, ఏగూరి రఘు, ఉప్పుటూరి సుధీర్, రామకృష్ణారెడ్డి, చిట్టా బత్తిన మస్తాన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వరల్డ్ స్ట్రోక్ ఆర్గనైజేషన్ బోర్డు డైరెక్టర్‌గా డాక్టర్ బిందుమీనన్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: డాక్టర్ బిందుమీనన్, సీనియర్ కన్సల్టెంట్ న్యూరాల జిస్ట్, అపోలో స్పెషలిటీ హాస్పిటల్స్ నెల్లూరు, వరల్డ్ స్ట్రోక్ ఆర్గనైజేషన్ బోర్డు డైరెక్టర్ గా ఎన్నికయ్యారు. 2024-2028, బోర్డు డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు. అదనంగా, 2024 పాలట్యక్కి అడ్వకేసీ లీడర్‌షిప్ ఫోరమ్‌లో సలహా దారులుగా నియమితు లయ్యారు. ఫోరమ్ నిర్వాహకులు ఆమెను స్వాగతించడంలో సంతోషంగా ఉన్నారు, ఆమె కొత్త అడ్వకేట్ క్లాస్‌తో తన అడ్వకేసీ అనుభవాలను పంచుకోవడానికి. సలహా దారిగా, డాక్టర్ బిందు మీనన్ అధునాతన నాయకత్వ-అభివృద్ధి శిక్షణలో పాల్గొనాలని, అడ్వకేసీ ప్రయత్నాలలో తమ సహచరులను కోచ్ చేయడానికి మరియు ప్రేరేపించడానికి వ్యూహాలను సంపాదించాలని అడిగారు. ఈ శిక్షణ సమయంలో 2024 అడ్వకేట్ క్లాసుపకల్పనను సమీక్షించి, ఆమెకు ఆన్‌సైట్ డ్యూటీలు నిర్వహించడానికి సన్నద్ధమవుతారు. ఈ సందర్భంగా నెల్లూరు లోని అపోలో స్పెషలిటీ ఆసుపత్రిలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆసుపత్రి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్ ఆసుపత్రి యూనిట్ హెడ్ బాలరాజు లు పాల్గొని ఆమెను అభినందించారు.

ప్రభుత్వ బడులు భవితకు పునాదులు

ప్రధానోపాధ్యాయులు సుబ్బిరెడ్డి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ప్రభుత్వ బడులు పిల్లల భవితకు పునాదులని స్థానిక మెయిన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బిరెడ్డి స్పష్టం చేశారు. పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో మన ప్రభుత్వ బడులు – మన పిల్లల భవితకు పునాదులన్న నినాదంతో కరపత్రాలు ముద్రించిన పాఠశాల ఉపాధ్యాయ బృందం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లోని ప్రతి గడప వద్దకు వెళ్లి పిల్లలను పాఠశాలల్లో చేర్పించే సమయంలో ఒకమారు ప్రభుత్వ పాఠశాలల గురించి ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని ఉపాధ్యాయులు కోరుతుండడం గమనార్హం. సుబ్బిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ బడులు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఉన్నాయని విద్యాబోధన కూడా అదే స్థాయిలో ఉందని గుర్తుచేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామోజీ మృతి తీరనిలోటు :ఆది, భూపేష్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు మృతి పత్రిక, సినీ రంగాలకు తీరని లోటని జమ్మలమడుగు ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పేర్కొన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న వీరు ఇక్కడి ఏపీ భవన్ ప్రాంగణంలో రామోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగు ప్రజలకు రామోజీరావు చేసిన సేవలను గుర్తుకుతెచ్చారు. భగవంతుని సన్నిధిలో రామోజీరావు ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతుని ప్రార్థించారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.చదిపిరాళ్ల రాజేష్‌రెడ్డితో పాటు నాగేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ విజయంతో శ్రీవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-గాలివీడు: తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక పెద్దూరు బ్రాహ్మణవీధి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో పలువురు టీడీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉభయదారులు శ్రీకాంత్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా అర్చకులు ఆనంద్ ఆచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి విశేష అలంకరణ,అభిషేకాలు నిర్వహించారు. ఈసందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విజయం సాధించడంతో పాటు రాష్ట్రంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా భాధ్యతలు చేపట్టడం శుభపరిణామం అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కేడెం లక్ష్మయ్య,టీడీపీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి,సుబ్బారెడ్డి,చెన్నయ్య,గుణ తదితరులు పాల్గొన్నారు.

ఏకలవ్య అకాడమీలో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్

విశాలాంధ్ర-రాజంపేట :ఏకలవ్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నందు శనివారం మాస్టర్లు ఆర్.ఎన్ రెడ్డి ప్రవీణ్, ఉద్దండపు బాలాజీ ల ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఇందులో పదిమంది క్రీడాకారులు ఎల్లో బెల్టు, ఐదు మంది గ్రీన్ బెల్టు, ఒక క్రీడాకారిణి రెడ్ బెల్ట్ నందు ఉత్తీర్ణత సాధించినట్లు మాస్టర్లు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ చెన్నూరు సునీల్ కుమార్, ప్రభుత్వ ఉపాధ్యాయులు ఓబులేసు పాల్గొని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ అంటే సామర్థ్య పరీక్ష అని, ఇందులో క్రీడాకారులు తమ సామర్థ్యంతో పాటు ప్రతిభా పాటవాలు ప్రదర్శించిన వారికి సర్టిఫికెట్లు, బెల్టులు అందజేయడం జరుగుతుందని వివరించారు. టైక్వాండో సాధనతో ఆత్మ రక్షణ మాత్రమే కాక ఆరోగ్యవంతులుగా ఉంటూ నిత్యం ఆత్మవిశ్వాసంతో మెలగుతారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు పెద్దపీట వేస్తూ క్రీడా కోటా ద్వారా ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. విద్యార్థులు కఠోర సాధన చేసి ఒలంపిక్ స్థాయికి ఎదిగి రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని రావాలని సూచించారు. అనంతరం ఉత్తీర్ణత సాధించిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపి బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు పి.శివ కుమార్, ఏ.వికాస్, కె.ఎల్ భార్గవి, కె.ఎల్ జ్వలిత లక్ష్మి, డి.అక్షయ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

101 టెంకాయలు కొట్టిన జ్యోతి రామకృష్ణ కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపడుతున్న శుభ సందర్భంగా, రైల్వే కోడూరు నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయులు, నియోజకవర్గం ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్ విజయం సాధించినందుకు శుభాకాంక్షలు తెలుపుతూ శనివారం కోడూరు టౌన్ లోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయం వద్ద జ్యోతి రామకృష్ణ, జ్యోతి మల్లీశ్వరి కుటుంబ సభ్యులు 101 టెంకాయలు కొట్టి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పోతురాజు నవీన్,బత్తిన ఆనంద్ యాదవ్, నర్ఫాల హేమరాజ్, లాల్ భాష, అంకిపల్లె భువనేశ్వర్, కొప్పరపు అరవింద్, రాకేష్, శంకర తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో వున్న కాస్మోటిక్ ఛార్జీలను విడుదల చేయాలి

పిడియస్ యు జిల్లా కార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్ డిమాండ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ వసతి గృహాలలో ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీ విద్యార్థుల సమస్యలు నూతనంగా ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం నాడు నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవిరెడ్డి గారికి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడియస్ యు నాయకులు ఆమె నివాసంలో కలిసి వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా పిడియస్ యు జిల్లా కార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్ మాట్లాడుతూ.. పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు ఇస్తున్నటువంటి కాస్మోటిక్ మెస్ చార్జీలను పెంచాలని అదే విధంగా 9 నెలలు నుండి పెండింగ్ లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, ఖాళీగా ఉన్న వార్డెన్,వాచ్ మెన్,కమాటి,వంట మనిషి పోస్టులను భర్తీ చేయాలని విద్యార్థులకు సన్న బియ్యం సరఫరా చేయాలని,పెరిగిన ధరలకు అనుగుణంగా వసతి గృహ అధికారులు విద్యార్థులకు మెనూ ప్రకారం పెట్టాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు.ఈ కార్యక్రమంలో పిడియస్ యు అన్నమయ్య జిల్లా నాయకుడు స్వరూప్ తేజ,పిడియస్ యు నగర నాయకులు విగ్నేష్,చాంద్ భాషా పాల్గొన్నారు.

ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మృతి పట్ల సంతాపం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:శనివారం రోజు ఉదయం స్థానిక ఎస్ఎన్ కాలనీలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు ఆకస్మిక మరణం పట్ల వారి చిత్రపటానికి ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాదరెడ్డి అనుచరులు నివాళులర్పించి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గ ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి అనుచరులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామికి మొక్కు తీర్చుకున్న టిడిపి యువ నాయకులు

విశాలాంధ్ర-చెన్నూరు : గడచిన సార్వత్రిక ఎన్నికల్లో కమలాపురం ఎమ్మెల్యేగా అఖండ మెజారిటీతో పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి గెలిచిన సందర్భంగా చెన్నూరు పడమటి వీధిలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కల్లూరు ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో, పండితులు, పూజారి గిరి స్వామి పూజలు నిర్వహించి వారి మొక్కులు తీర్చారు. ఈ సందర్భంగా శనివారం యువ నాయకులు ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గా పోటీ చేసిన పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అఖండ మెజారిటీతో గెలవాలని ప్రచారంలో ఉన్నప్పుడు మొక్కుకోవడం జరిగిందని, అదేవిధంగా మా నాయకుడు కృష్ణ చైతన్య రెడ్డి అఖండ మెజార్టీతో గెలవడం జరిగిందన్నారు. అందుకోసం జనసేన నాయకులు అద్దంకి విశ్వనాథ్ వారి అనుచరుగనంతో మరియు మా యువకులతో కలిసి ఆంజనేయస్వామికి 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకోవడం జరిగిందన్నారు. అలాగే మా నాయకుడు కృష్ణ చైతన్య రెడ్డి మునుముందు మరింత ఉన్నత పదవులు అలంకరించాలని ఆంజనేయ స్వామిని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన్నే మోహన్ రెడ్డి, కొండపేట సుధాకర్ రెడ్డి, యువకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, హరి ఓబుల్ రెడ్డి, నీలి నాగేష్, సి శివకుమార్ రెడ్డి, సి శివారెడ్డి, మహాదేవరెడ్డి, కిషోర్ రెడ్డి, యు సంజీవ్, కార్తీక్ రెడ్డి యువకులు పాల్గొన్నారు.

రామోజీరావు మృతి తెలుగు ప్రజలకు తీరని లోటు

విశాలాంధ్ర-గాలివీడు: ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మృతి తెలుగు ప్రజలకు తీరని లోటని టీడీపీ నాయకులు పేర్కొన్నారు.శనివారం మండలకేంద్రంలోని స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రామోజీరావు వ్యాపారవేత్తగా,చలనచిత్ర నిర్మాతగా, మీడియా వ్యవస్థాపకుడిగా పత్రికారంగంలో కొత్త అధ్యయనాన్ని సృష్టించారని ఆయన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

రామోజీ మరణం తీరని లోటు :నాయి బ్రాహ్మణ జిల్లా అధ్యక్షులు గోవింద్

విశాలాంధ్ర -మైలవరం : ఈనాడు పత్రిక అధిపతి రామోజీ రావు మరణం పత్రికారంగానికి తీరని లోటు అని తెదేపా కడప పార్లమెంట్ నాయి బ్రాహ్మణ సాధికారిక జిల్లా అధ్యక్షుడు గజ్జల గోవింద్ అన్నారు.శనివారం సాయంత్రం మండల కేంద్రమైన మైలవరం లో ఆయనకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గజ్జల గోవింద్ మాట్లాడుతూ పత్రికా రంగానికి విలువ గౌరవం రామోజీరావు ద్వారానే దక్కిందని తెలిపారు.ఈనాడు పత్రిక ఏ ప్రభుత్వానికి ఏ పార్టీకి కొమ్ము కాయక ప్రజాసమస్యలపై దృష్టి సాధించి ప్రజ ల పత్రికగా పేరు పొందిందన్నారు. ఈ సందర్భంగా రామోజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు నియోజకవర్గం టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు రంగనాథ్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చామంతి మహేష్, నాయకులు నాయకులు లోకేష్, శంకర్, పార్థ సారథి, రఘునాథ, వాసు, గుర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

రామోజీరావు ప్రతి ఒక్కరికీ ఆదర్శం



విశాలాంధ్ర-రాయచోటిటౌన్:సామాన్య కుటుంబంలో జన్మించి దేశంలోనే అత్యున్నత స్థానానికి ఎదిగిన రామోజీ రావు గారి జీవితం ప్రతీ ఒక్కరికీ ఆదర్శం అని రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. అక్షరానికి సామాజిక బాధ్యత ఉందని నిరూపించిన రామోజీ రావు లేని లోటు తీర్చలేనిది. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను అని ఆయన తెలియజేశారు.

రామోజీరావు మృతికి సంతాపం తెలిపిన బత్యాల, ముక్కా

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: ప్రపంచంలోనే అతిపెద్ద సినిమా స్టూడియో రామోజీ ఫిల్మ్ సిటీ వ్యవ స్థాపకులు, అక్షర శిల్పి చెరుకూరి రామోజీరావు ఆకస్మిక మృతికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయులు, నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ సంతాపం వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామోజీరావు మృతి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు, సమాజానికే తీరనిలోటన్నారు. ఈనాడు పత్రిక స్థాపించి అంచెలంచెలుగా ఎదిగి లక్షలాది మందికి ఉపాధి అవ కాశాలు కల్పించారన్నారు. ప్రజాపక్షపాతి అలుపెరుగని అక్షర యోదుడని కొనియాడారు.

రామోజీరావుకు ఘననివాళి

విశాలాంధ్ర- యర్రగుంట్ల : ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు మృతి తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని జనసేన కోఆర్డినేటర్ డేరంగుల జగదీష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మరణం మీడియా రంగానికి తీరని లోటని గుర్తుచేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన రామోజీరావు మీడియా రంగంలోనే కాకుండా సినీ నిర్మా తగా, వ్యాపారవేత్తగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సినీ స్టూడియో వ్యవస్థాపకులుగా ఆయన సాధించిన విజ యాలు స్ఫూర్తినిస్తాయని తెలిపారు. భగవంతుని సన్నిధిలో రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని జగదీష్ ప్రార్థించారు.

మంత్రి మధుకర్‌తో 'ఆది' భేటీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి మధుకర్‌తో జమ్మలమడుగు ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముగిసిన ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల ఘన విజయంపై కొద్దిసేపు చర్చించుకున్నారు. అనంతరం జమ్మలమడుగు నియోజకవర్గ సమస్యలపై మంత్రి మధుకర్ వద్ద ఎమ్మెల్యే ఆది ప్రస్తావించినట్లు సమాచారం. ఈ సందర్భంగా ఆదినారాయణరెడ్డి మంత్రి మధుకర్‌కు స్వీట్లు తినిపించడం కనిపించింది.

అక్షర యోధుడు రామోజీకి ఘన నివాళులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీ ఫిలిం సిటీ వ్యవస్థాపకులు అక్షర శిల్పి చెరుకూరి రామోజీరావు (88) మృతికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు బత్తిన ఆనంద్ యాదవ్, పోతురాజు నవీన్, నార్జాల హేమరాజ్, యామల సిద్దేశ్వర, లాల్ భాష , కొమ్మా శివ, ముప్పాల రాజశేఖర్ రాజు, అంకిపల్లె భువనేశ్వర్,జి మణి దీప్తి కుమార్ తదితరులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. రామోజీరావు మృతికి సంతాపం వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.శనివారం రాఘువరాజపురం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రధాన కార్యాలయం వద్ద రామోజీరావు చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

రద్దయిన ఎస్సీల పథకాలను పునరుద్ధరించాలి

విశాలాంధ్ర - బద్వేలు : ఎస్సీలకు సంబంధించిన రద్దయిన పథకాలను పునరుద్దించాలని ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి దళిత సంఘాలకు వేదిక ఎమ్మార్పీఎస్ తరఫున ధన్యవాదాలు తెలియజేశారు శనివారం నాడు బద్వేల్ పట్టణంలో వారు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో దళితుల అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన 28 పథకాలు రద్దయిన వాటిని తిరిగి పునరుద్దించి వాటి ద్వారా దళితుల అభివృద్ధికి కృషి చేయాలని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముండ్లపాటి పిచ్చయ్య కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రములో ఎన్డీఏ కూటమి ఏర్పాటు దృష్ట్యా దళితులకు సంబంధించిన ఎస్సీ కార్పొరేషన్ను తిరిగి పునరుద్ధరించి వాటి ద్వారా ఎస్సీలకు రుణాలు మంజూరు చేయుటకు కృషి చేయాలని కోరారు. అదేవిధంగా ఎస్సీ పిల్లలు ఉన్నత ఉద్యోగాలకు పోవుటకు అంబేద్కర్ స్టడీ సెంటర్ ను ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయాలని ముఖ్యంగా ఎస్సీలకు సంబంధించిన కార్పొరేషన్లు ఏర్పాటుకు నిధులు లేవని వాటి ద్వారా నిధులు కేటాయించి వారి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు కానున్న ప్రభుత్వానికి దళిత సంఘాలు ఎమ్మార్పీఎస్ పూర్తి సహాయ సహకార అందించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాదిగ ఉద్యోగుల సమాఖ్య మాజీ ఉపాధ్యక్షుడు చాట్ల ఎల్లయ్య, ఎంఆర్పి యస్ జిల్లా అధ్యక్షులు పెదుళ్ళపల్లి శిఖామణి, దళిత సీనియర్ నాయకులు బత్తలకూరి కేశవయ్య, ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు మునెయ్య, అంబేద్కర్ ఆశయ సాధన సమితి నాయకులు నాగిపోగుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నేతలు గండికి పాదయాత్ర

విశాలాంధ్ర-సిద్ధవటం : సిద్ధవటం మండలం భాకరాపేట కూడలి నుండి రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు పుత్త రామచంద్రయ్య ఆధ్వర్యంలో టిడిపి నేతలు గ్రామంలోని ఎల్లమ్మ అమ్మవారికి కాయ కర్పూరం సమర్పించి పాదయాత్ర మొదలుపెట్టారు. ఈ పాదయాత్ర కు సంఘీభావం తెలిపేందుకు టిడిపి రాష్ట్ర నాయకులు బాలిశెట్టి హరి ప్రసాద్ టిడిపి నేత కుప్పల వెంకటసుబ్బయ్య ఒంటిమిట్టకు చెందిన ఆలూరి వెంకటసుబ్బయ్య లు ఊరి చివర వరకు సాగనంపి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు పుత్త రామచంద్రయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం ఎంతో కృషి చేశామని తెలుగుదేశం విజయం సాధించడంతో ఆంజనేయ స్వామిని దర్శించుకునేందుకు గండి క్షేత్రానికి కాలినడకన బయలుదేరుతున్నామని టిడిపి అధినేత కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు దేవుడు ఆశీస్సులు కలగాలని ఆంజనేయస్వామిని కోరుకుంటున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

గాయాలకు గురైన ప్రసాద్ ను పరామర్శించిన సిపిఐ బృందం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : చిట్వేలి సిపిఐ మండల కార్యదర్శి కేశం ప్రసాద్ ప్రమాదవశాత్తు కాళ్లు కాలి తిరుపతి ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, ఓబులవారిపల్లి మండల కార్యదర్శి సి నాగమ్మ, పెనగలూరు మండల కార్యదర్శి గానుగపెంట ఆదినారాయణ, పుల్లంపేట మండల కార్యదర్శి రాజుబోయిన సెల్వం కుమార్ తదితరులు శనివారం కేశం ప్రసాద్ నివాసానికి వెళ్లి పరామర్శించారు.నీకు మేమున్నాము భయపడవద్దు అని భరోసా ఇచ్చారు.

రాముడు గెలవడంతో మొక్కులు తీర్చుకున్న నేతలు, ప్రజలు

విశాలాంధ్ర-రామాపురం: సార్వత్రిక ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ తరఫున రాయచోటి టిడిపి శాసనసభ్యుడుగా మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి గెలుపొందాలని తమ కోరికలు నెరవేరాయని శనివారం రాచపల్లి పంచాయితీ గంగనేర్ లోని మస్తాన్వలి దర్గాలో మండల తెలుగు యువత సెక్రటరీ షేక్ కాసిం పీరా పార్టీ నాయకులు కార్యకర్తలు. అభిమానులు. అలాగే నల్లగుట్ట పల్లి పంచాయతీ బీసీ కాలనీకి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు గండి ఆంజనేయ స్వామి సన్నిధిలో టిడిపి శాసనసభ సభ్యులకు ఒక్కొక్కరికి ఒక్కొక్క టెంకాయ చొప్పున 101 టెంకాయలు కొట్టి మొక్కులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి శాసనసభ్యునిగా గెలుపొందడంతో ప్రజలు తమ మొక్కులను తీర్చుకుంటున్నారు.

శాంతిభద్రతలు నెలకొల్పేలా చూడాలి - సీఐ

విశాలాంధ్ర - మైదుకూరు : కడప జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు,మైదుకూరు డి.ఎస్.పి ఆధ్వర్యంలో పీస్ కమిటీ మీటింగ్ కార్యక్రమంలో భాగంగా శనివారం వనిపెంట గ్రామంలో పీస్ కమిటీ కార్యక్రమం ఏర్పాటు చేసి ఎన్నికల ఫలితాల అనంతరం ఎటువంటి వ్యక్తిగత, పార్టీ పరమైన గొడవలు చేసుకోకూడదని, అందరూ శాంతిభద్రతలు నెలకొల్పేలా చూడాలని, ఏ గ్రామంలో కూడా ఎటువంటి అఘాయిత్యాలు చేసుకోరాదని పెద్దమనుషులకు సూచించారు. గవర్నమెంట్ ప్రాపర్టీస్ కానీ, ప్రైవేట్ ప్రాపర్టీస్ గాని ధ్వంశమయ్యే విధంగా చేయకుండా చూసుకోవలసిన బాధ్యత పెద్దమనుషులుగా మీదే అని వారికి వివరించారు.గ్రామాలలో ఎటువంటి సమస్యలు లేకుండా ఉండాలని గ్రామ పీస్ కమిటీ సభ్యులకు సూచనలు చేశారు.

కనకదుర్గమ్మ తల్లిని దర్శించుకున్న రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:విజయవాడలోని కనకదుర్గమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అర్చకులు ఇచ్చిన తీర్థప్రసాదాలను రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడు వర్షాలు బాగా కురిసి రైతులంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.

నేటి నుంచి మహాభారతం యజ్ఞం

విశాలాంధ్ర-రామాపురం : మండల కేంద్రమైన రామాపురంలో ప్రతి ఏటా మహాభారత యజ్ఞాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా మహాభారత యజ్ఞాన్ని నిర్వహించేందుకు శనివారం మహాభారత యజ్ఞానికి అంకురార్పణ చేశారు. పంచ పాండవులు. ద్రౌపదీమాత. పోతుల రాజు. వంటి విగ్రహాలు రామాపురంలోని చుట్టుపక్కల గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించారు. మహాభారత యజ్ఞాన్ని 18 రోజులపాటు నిర్వహిస్తారు. పగలు సమయంలో హరికథ రూపంలో రాత్రుల సమయంలో మహాభారత యజ్ఞాన్ని డ్రామాల ద్వారా కళాబృందాల వినిపించనున్నారు. ఈ మహాభారత యజ్ఞానికి ప్రతి ఏడాది విశేష స్పందన లభిస్తున్నది.మండల కేంద్రమైన రామాపురంలో ఈ మహాభారత యజ్ఞాన్ని ఏర్పాటు చేయడం వల్ల చుట్టుపక్కల గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. మహా భారత యజ్ఞ కమిటీ సభ్యుడైన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మధ్యలో మద్ది రేవుల రమేష్ రెడ్డి స్థానిక సర్పంచ్ అయోధ్య పురం నాగభూషణ్ రెడ్డి. సహకార సంఘం అధ్యక్షుడు ఏ పెద్దిరెడ్డి. ప్రసాద్ రెడ్డి. భక్తవత్సలా రెడ్డి .సుధాకర్ రెడ్డి. ధర్మారెడ్డి. నారాయణ తదితరులు మహాభారత యజ్ఞ ఉత్సవ విగ్రహాల ఊరేగింపులో పాల్గొ న్నారు. ఈ మహాభారత యజ్ఞం జరుగుతున్న రోజులు మధ్యాహ్నం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు. మహాభారత యజ్ఞానికి అందరూ సహకరించాలని మహాభారత యజ్ఞం కమిటీ చైర్మన్ రమేష్ రెడ్డి తెలిపారు.